**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13.01.2019.**

**<u>సంక్రాంతి సంబరాలను ఆసరాగా చేసుకుని అమాయక ప్రజలను ఆకర్షించి మోసం చేయాలనే ఉద్ధేశ్యంతో ఢిల్లీ నుండి గన్నవరం ఎయిర్పోర్ట్‌కి దిగుమతి చేసుకున్న కోతముక్క జూదం సి.వి.కె-458 చీటింగ్ యాప్ కిట్‌లను మరియు ఐదుగురు నిందుతులను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు</u>**

***నిందితుల వద్ద నుండి సుమారు 1,50,000 లక్షల విలువ కలిగిన సివికె-458 చీటింగ్ యాప్ మరియు రహస్య కెమెరాలు కలిగిన సెల్‌ఫోన్‌లు-2, సెల్‌ఫోన్‌లు-5, మొబైల్ స్కానింగ్ వాచ్-2, మైక్రో ఇయర్ ఫోన్ పీసెస్-4 మరియు స్పేర్ బ్యాటరీలు-6, రిమోట్‌లు-2, కేబుల్స్-2, వాచ్ బ్యాటరీలు-8, స్కానర్ ప్లేయింగ్ కార్డ్సు ప్యాకెట్స్-168 స్వాధీనం***

విజయవాడ నగరంలోని పరిసర ప్రాంతాలలో జరుగుతున్న వివిధ తరహా నేరాలపై విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు ప్రత్యేక దృష్టిపెట్టి వాటిని అరికట్టుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో కమీషర్ టాస్క్‌ఫోర్సు వారికి రాబడిన పక్కా సమాచారము మేరకు టాస్క్ ఫోర్సు ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారి ఆధ్వర్యంలో వారిసిబ్బందితో కలసి ది.13.01.2019న విజయవాడ, గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గన్నవరం ఎయిర్పోర్ట్ ద్వారా ఢిల్లీ నుండి కార్గో సర్వీస్ ద్వారా మోస పూరితమైన సెల్ ఫోన్‌లోని యాప్ ద్వారా కోతముక్క జూదాన్ని నిర్వహించడానికి వస్తున్న ఐదుగురు నిర్వాహకులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి***సుమారు 1,50,000 లక్షల విలువ కలిగిన సివికె-458 చీటింగ్ యాప్ మరియు రహస్య కెమెరాలు కలిగిన సెల్‌ఫోన్‌లు-2, సెల్‌ఫోన్‌లు-5, మొబైల్ స్కానింగ్ వాచ్-2, మైక్రో ఇయర్ ఫోన్ పీసెస్-4 మరియు స్పేర్ బ్యాటరీలు-6, రిమోట్‌లు-2, కేబుల్స్-2, వాచ్ బ్యాటరీలు-8, స్కానర్ ప్లేయింగ్ కార్డ్సు ప్యాకెట్స్-168 స్వాధీనం చేసుకోవడం జరిగింది.***

వివరాలలోకి వెళ్ళితే...పశ్చమగోదావరి జిల్లా, తణుకు మండలం, పైడిపర్రుకు చెందిన గుడివాడ నవీన్(25), మరియు గుంటూరు జిల్లా, కోసూరు గ్రామం, విధ్యానగర్‌కు చెందిన షేక్ జానీ భాషా(43), విజయవాడ, పటమటకు చెందిన మెరుపు సందీప్(30), గుంటూరు జిల్లా, ఇస్లామ్‌పేటకు చెందిన మహమద్ మహబుగోరి(31), పశ్చమగోదావరి జిల్లా, ఏలూరుకు చెందిన యండ్ల అశోక్ కుమార్(26) అను వీరు గత కొంత కాలంనుండి ఢిల్లీనుండి కోతముక్కకు సంబంధించిన యాప్ కిట్‌ను తెప్పించుకుని దాని ద్వారా కోతముక్క ఆడేటప్పుడు ఆయాప్‌ను వాడి కోతముక్క ఆడే వారిని మోసం చేస్తూ అక్రమం మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నారు. సంక్రాంతి సంబరాలలో ఈ కోతముక్క జూదాన్ని ఎక్కువ మంది ప్రజలు ఆడతారు కావున, ఆ సమయంలో అయితే ఈ యూప్‌ను ఉపయోగించి వారిని మోసం చేసి అధిక మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వీరు ఐదుగురు ఢిల్లీ నుండి కార్గో సర్వీస్ ద్వారా మోస పూరితమైన సెల్‌ఫోన్‌లోని యాప్ ద్వారా కోతముక్క జూదాన్ని నిర్వహించడానికి విజయవాడ నగరంకు ఢిల్లీ నుండి గన్నవరం, ఎయిర్పోర్ట్‌లో కార్గో సర్వీస్ ద్వారా స్కానర్ ప్లైయింగ్ కార్సు బండెల్స్‌ను తెచ్చుకుని కోతముక్క జూదంను నిర్వహిస్తున్నారు. వీరు సి.వి.కె-458 యాప్‌ను ఇంటర్నెట్‌లోని గేమ్ పర్చేజర్ ద్వారా వాచ్, సెల్‌ఫోన్ మరియు స్కాన్‌డు ప్లైయింగ్ కార్సు మొదలైన పరికరాలను కొని దానికి సంబంధించి వాచ్, సెల్‌ఫోన్‌లలో చిన్న కెమేరాను

**(మిగతాది తరువాత పేజీలో...)**

రహస్యముగా అమర్చి స్కాన్‌డు ప్లైయింగ్ కార్డ్సును ఉపయోగించి జూదం నిర్వహిస్తూ సదరు ఎక్విప్‌మెంట్‌ను వారి వద్ద ఉంచుకొని దానికి సంబంధించిన సిగ్నల్స్ వినటానికి చెవిలో మక్కి (ఇయర్ ఫోన్)అనే చిన్న పరికరాన్ని పెట్టుకొని జూదం నిర్వహిస్తారు. వీరు ”లోన బయట” పడబోయే ముక్కల యొక్క వివరాలు వారికి ముందుగానే తెలిసే విదంగా వారి దగ్గర ఉంచుకున్న సి.వి.కె-458 యప్‌లోని యక్యూప్‌మెంట్ ద్వారా ముందుగా విని జూదంలో ఆ ముక్క ఎటువైపు పడుతుందని ముందుగానే తెలుసుకుని పడబోయే ముక్క వైపు అధిక మొత్తంలో పందాలు కాసి అక్కడి వారిని మోసం చేసి అక్రమ మార్గంలో వారి దగ్గర డబ్బులను గెల్చుకుంటున్నారు. సంక్రాంతి సందర్భంగా సరదాగా జూదం అడే అమాయక ప్రజలు అధిక మొత్తంలో డబ్బులు పోగొట్టుకుంటున్నారు. ఇలా గత కొంత కాలంగా ఈ యాప్‌ను ఉపయోగించి జూదం ఆడుతున్న వారిని మోసం చేసి డబ్బులను గడిస్తున్న గుడివాడ నవీన్(25), షేక్ జానీ బాష(43), మెరుపు సందీప్(30), మహమద్ మహబుగోరి(31) మరియు యండ్ల అశోక్ కుమార్(26)లను కమీషనర్స్ టాస్క్‌ఫోర్సు వారు అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి జూదానికి ఉపయోగించే ***సుమారు1,50,000 లక్షల విలువ కలిగిన సివికె-458 చీటింగ్ యాప్ మరియు రహస్య కెమెరాలు కలిగిన సెల్‌ఫోన్‌లు-2, సెల్‌ఫోన్‌లు-5, మోబైల్ స్కానింగ్ వాచ్-2, మైక్రో ఇయర్ ఫోన్ పీసెస్-4 మరియు స్పేర్ బ్యాటరీలు-6, రిమోట్‌లు-2, కేబుల్స్-2, వాచ్ బ్యాటరీలు-8, స్కానర్ ప్లైయింగ్ కార్డ్సు ప్యాకెట్స్-168 స్వాధీనం చేసుకోవడం జరిగింది.*** వారిని గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించడం జరిగింది. ఇలాంటి మోసపూరిత జూదాలను ఆడి మోసపోవద్దని హెచ్చరించడమైనది.

విజయవాడ నగరంలో ఎలాంటి చట్టవ్యతిరేకమైన జూదము మరియు బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపైనా, పాల్గొంటున్న వారిపైనా ఇదే విధమైన దాడులు కొనసాగుతాయి అని మరియు బెట్టింగ్ మాత్రమే కాకుండా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినప్పటికి పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసి కోవడం జరుగుతుంది. ఇలాంటి వాటి గురించి ప్రజల దృష్టికి వస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 2579999, 2576956 గాని డయల్ 100కు గాని, 4వ లైన్ యాప్ ద్వారాగాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నెంబరు 7328909090 మరియు చేరువ నేర నియంత్రణ అవగాహన రథంకు గాని సమాచారము అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడేది లేదని ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియచేసినారు.

--xx--